కాసానికి బాసటగా నిలుస్తాం

చేవెళ్లలో విజయబావుటా ఎగురవేస్తాం

బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు: బీసీ సంఘాలు

బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ అంటేనే బీసీ సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఆ పార్టీకి మళ్లీ అవకాశమిస్తే ఎదురయ్యే పరిస్థితులను గుర్తు చేసుకుని ఆందోళన చెందుతున్నారు. కులంహకార నేతలకు బుద్ధి చెబుదామని ముక్తకంఠంతో తెలుపుతున్నారు. బీసీ బిడ్డకే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేస్తున్నారు. కాసానికి బాసటగా నిలిచి చేవెళ్లలో విజయబావుటా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాసానికి పట్టం కట్టడంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. బీసీ కులాలన్నీ ఏకతాటిపైకి రావడమే కాకుండా..ఊరూరా సమావేశాలు నిర్వహించి బీసీలను చైతన్యపర్చాలని సూచిస్తున్నారు. చేవెళ్ల నుంచే బీసీల సాధికారతకు నాంది పలుకుదామని పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, మే 3 (నమస్తే తెలంగాణ)

మన ఓట్లు మనమే వేసుకుందాం..

ఇంతకాలం బీసీలను అగ్రవర్ణాల వారు ఓట్లు వేసే వారిగానే చూశారు. బీసీల్లో చైతన్యం వచ్చింది. మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని తీరుతాం. బీసీ కులాల ఐక్యతకు ఆయన ఎంతో కృషి చేశారు. అలాంటి వ్యక్తి ఏ పార్టీ నుంచి చేవెళ్ల ఎంపీ బరిలో ఉన్నారనేది ముఖ్యం కాదు. బీసీ నేతగా గెలిపించుకునే బాధ్యత ప్రతి బీసీ బిడ్డపైనా ఉన్నది. బీసీని గెలిపించుకొని బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.

– వెంకటేశ్‌గౌడ్, నాగారం, ధారూరు మండలం.

బీసీ బిడ్డను పార్లమెంట్‌కు పంపిద్దాం..

పార్లమెంట్‌లో బీసీల గళం విప్పేందుకు ఈ లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. చేవెళ్ల నుంచి చాలా ఏండ్ల తరువాత బీసీ నేతకు పోటీ చేసే అవకాశం వచ్చింది. దీన్ని బీసీలందరం సద్వినియోగం చేసుకుని పార్టీ లకతీతంగా కాసానిని గెలిపించుకుందాం. బీసీలను చిన్న చూపు చూసే నాయకులకు సరైన గుణపాఠం చెబుతాం.

– రమేశ్, నాగారం గ్రామం, ధారూరు మండలం

జ్ఞానేశ్వర్ గెలుపు.. బీసీ ఐక్యతకు మలుపు

చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. అన్ని కులాల వారు పార్టీలకతీతంగా ఓట్లు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. అధికారంలో ఉన్న పార్టీల్లోకి జంపింగ్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని ఎవరూ నమ్మొద్దు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాం. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని గెలిపించుకుంటే మన హక్కులను మనం సాధించుకోవచ్చు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి

– రాంగోపాల్, నిరిగాయపల్లి గ్రామం, పూడూరు మండలం

బీసీలను ఏకం చేశాడు..

2006లోనే 96 బీసీ కులాలను ఏకం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. జడ్పీచైర్మన్‌గా పని చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడికి చేవెళ్ల పార్లమెంట్ నుంచి ఎంపీ టికెట్‌ను కేసీఆర్ కేటాయించడం సంతోషకరం. బీసీలందరం పార్టీలకతీతంగా ఏకమై.. బడుగు, బలహీన వర్గాల నేతను పార్లమెంట్‌కు పంపిద్దాం. కారు గుర్తుకే ఓటేద్దాం.

– జె.నర్సింహులు,రాకంచర్ల గ్రామం,పూడూరు మండలం

బీసీల సత్తా చాటుతాం..

లోక్‌సభ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకొని బీసీల సత్తాను చాటుతాం. ఎన్నో ఏండ్లుగా బీసీలు ఓటు బ్యాంకుగానే మిగిలిపోయారు. రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు రాలేదు. ఈసారి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ బిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఆ అవకాశం వచ్చింది. దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే కాసానికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

– సుమన్ జీ, దుగ్గాపూర్ గ్రామం, పెద్దేముల్

కాసానిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం..

ఈ ఎన్నికల్లో ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నియోజకవర్గం నుంచి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. అగ్రవ ర్ణాల వారు బీసీలను కొన్నేండ్లుగా ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. అలాంటి రాజకీయ నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో గుణపాఠం నేర్పుతాం. బీసీల ఐక్యతను చాటుతాం. కాసాని గెలిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది.

– దస్తప్ప, దుగ్గాపూర్ గ్రామం, పెద్దేముల్

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి..

లోక్‌సభ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ నాయకుడిని గెలిపించుకోవాలి. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థిగా బీసీనేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం ఇవ్వ డం సంతోషకరం. ఆయన బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు.

– కల్పకోల్ వెంకట్‌యాదవ్, మాజీ సర్పంచ్ షాబాద్

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాఎగురేద్దాం..

లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడంలేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం గొప్ప పరిణామం. కాసాని జ్ఞానేశ్వర్ జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అలాంటి వ్యక్తి పార్లమెంట్‌కు వెళ్తే బడుగు, బలహీనవర్గాలతో అన్ని వర్గాల సమస్యలు పరిష్కారమవుతాయి.

– కందివనం నర్సింహులుగౌడ్, మన్‌మర్రి(షాబాద్)

బీసీలు చైతన్యం చాటాలి..

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైనది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకునేందుకు బీసీ కుటుంబాలు తమ ఓటును తమకే వేసుకోవాలి. బీసీలు అమ్ముడుపోతారని, బీసీల్లో ఐక్యతలేదని, వారు ఎప్పుడూ ఒక్కటిగా ఉండలేరన్న వాదనకు తెరపడాలంటే కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని మాజీ సీఎం కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి కేటాయించడం సంతోషకరం.

– టి.ప్రేమ్‌గౌడ్, మైలార్‌దేవ్‌పల్లి

కాసాని.. ప్రజల మనిషి

బీసీల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నది. ఆయన జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.అలాంటి వ్యక్తిని లోక్‌సభకు పంపిస్తే మన సమస్యలను పార్లమెంట్‌లో వినిపిస్తారు.చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని మనమంతా వినియోగించుకుని పార్టీలకతీతంగా కాసానిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– యంజాల శేఖర్, పద్మశాలిపురం, మైలార్‌దేవ్‌పల్లి

అహంకారపూరిత మాటలు సరికాదు..

బీసీలకు ఎన్నికల్లో సీట్లు ఇవ్వకపోగా..వారిపై అహంకారపూరితంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు సరికాదు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి. అప్పుడే బీసీల ఐక్యత సమాజానికి చాటినట్లు అవుతుంది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. కేసీఆర్ బీసీ వర్గానికి పెద్దపీట వేసి బీసీలకు లోక్‌సభ సీట్లు కేటాయించడం సంతోషకరం. ప్రతి బీసీ బిడ్డా ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

– ప్రీతి, మియాపూర్

బీసీ నాయకుడికి పట్టం కడుదాం..

జనాభాలో బీసీలు అధికంగా ఉన్నా రాజకీయాల్లో ప్రాధాన్యం లభించడంలేదు.ఎన్నో ఏండ్లుగా అగ్రవర్ణాల వారు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. చాలా రోజుల తరువాత బీసీ నాయకుడిని గెలిపించుకునే అవకాశం వచ్చింది. ఈ ఎన్నికల్లో బీసీలందరూ పార్టీలకతీతంగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీల సత్తా చాటుదాం.

– భగత్‌కుమార్, మియాపూర్

బీసీలు ఏకతాటిపైకి రావాలి

బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపై వచ్చి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎంపీలే. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతోకాలంగా కృషి చేస్తున్న ఆయన్ను గెలిపించుకుంటే బీసీల సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడుతారు. బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కేటాయించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలపై చిన్న చూపు చూస్తున్నాయి.

– శివకుమార్‌గౌడ్, ఎన్టీఆర్‌నగర్, ఆర్కేపురం

కాసాని గెలుపును ఆపలేరు..

చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల ఐక్యత, సత్తాను చాటుతాం. బీసీలకు బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పెద్దపీట వేసింది. ఎంపీ టికెట్‌ను కేటాయించింది. ఇలాంటి అవకాశం మళ్లీరాదు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని జిమ్మికులు చేసినా జ్ఞానేశ్వర్ గెలుపును ఆపలేరు. బీసీలను కించపరుస్తూ మాట్లాడిన అగ్రవర్ణ నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలంటే జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి బీసీపైనా ఉన్నది.

– సంతోష్, ఆర్కేపురం

బీఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హరిశేఖర్‌గౌడ్

బండ్లగూడ, మే 3: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత తమ పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడలో బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంసీపీఐ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన హరిశేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేవెళ్ల లోక్‌సభ నుంచి తొలిసారిగా బీసీకి టికెట్టు రావడం హర్షణీయమన్నారు. అందుకే నాయకులు, కార్యకర్తలు అందరూ శ్రమించి బీసీ అభ్యర్థి కాసాని గెలుపునకు కృషి చేయలన్నారు.

హక్కుల సాధనకు నిరంతర పోరాటాలు

హిమాయత్‌నగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ధర్మేంద్ర

హిమాయత్‌నగర్, మే 3: విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర తెలిపారు. ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సంస్థ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ కృషి చేస్తోందన్నారు. దేశ ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్న బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, నాయకులు శ్రీమాన్, ఆర్.బాలకృష్ణ, మాజీద్, నరేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, మే 3: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏప్రిల్ 30న దుర్గానగర్‌లోని బస్టాండ్ వెనుక గుర్తుతెలియని వ్యక్తి పడిఉన్నట్లు సమాచారం అందింది. పోలీసులు పరిశీలించగా అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. వయస్సు సుమారు 55-60 ఏండ్లు ఉంటుందని తెలిపారు. బ్లూ రంగు షర్ట్ ధరించి పైన జర్కిన్ వేసుకున్నాడన్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంబంధికులు ఎవరైనా ఉంటే మైలార్‌దేవ్‌పల్లి పోలీసులను 94906 17459 , 78931 91862లలో సంప్రదించాలని కోరారు.

స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం

ఖైరతాబాద్, మే 3: ఎండాకాలం మిట్టమధ్యాహ్నం ఓ స్క్రాప్ గోదాం అగ్నికి ఆహుతైంది. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో ఈ ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.1 పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో శుక్రవారం ఓ స్క్రాప్ గోదాంలో కాగితాలు, ఫర్నీచర్, ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకున్నాయి. దట్టమైన పొగతో భారీ అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పంజాగుట్ట నుంచి రెండు ఫైరింజన్లు వచ్చి రెండు గంటల పాటు శ్రమించి మంటలను ఆర్పివేశారు. పూజ కోసం దీపం వెలిగించగా, ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయని పోలీసులు చెబుతున్నారు. సంఘటన స్థలాన్ని ఖైరతాబాద్ సీఐ ఎస్.రాజశేఖర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశాన్నేలిన పార్టీలన్నింటికీ కుంభకోణాల ఛాయలే

ఖైరతాబాద్, మే 3: దేశాన్ని పాలించిన అన్ని పార్టీలకూ కుంభకోణాల ఛాయలే ఉన్నాయని ఆలిండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ భూపాల్‌గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని అత్యధిక కాలం కాంగ్రెస్ పాలించిందని, వేల కోట్ల కుంభకోణాలు జరిగాయన్నారు. దీనివల్ల ప్రజలు ఎంతో నష్టపోయి, పేదరికం పెరిగిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పాలకులు రావాలని, ఓటర్లు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

చోరీ నిందితుడి అరెస్టు

శంషాబాద్ రూరల్, మే 3: గొలుసు చోరీ చేసిన నిందితుడిని ఆర్‌జీఐఏ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ బాలరాజు వివరాల ప్రకారం.. ఏప్రిల్ 28న శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీలో కిరాణా స్టోర్ నిర్వాహకురాలు సునీత వద్దకు వచ్చిన యువకుడు వాటర్‌బాటిల్ ఇవ్వాలని అడిగి ఆమె మెడలోని బంగారు గొలుసు తెంచుకొనిపోయాడు. బాధితురాలు ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధ్యాహ్నం ఏపీ 22 ఏడీ 1549 నంబర్ బైక్‌పై వచ్చిన యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా, నేరం ఒప్పుకున్నాడు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్లకు చెందిన చంద్రకాంత్ అమేజాన్‌లో డెలివరీ బాయ్‌గా తేలింది. నిందితుడి నుంచి 3 తులాల గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

డీఆర్సీ సెంటర్‌ను సందర్శించిన కమిషనర్లు

జూబ్లీహిల్స్, మే 3: జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ డీఆర్సీ సెంటర్‌ను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, నగర కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సందర్శించారు. యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకుంటున్న బందోబస్తుపై నగర పోలీస్ కమిషనర్‌తో చర్చించారు. కార్యక్రమంలో ఏఈఆర్వోలు దశరథ్ సింగ్‌రాథోడ్, సేవా ఇస్లావత్, నయీముద్దీన్, డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో స్వీప్ అవగాహన వాక్

స్వీప్ అవగాహన వాక్‌లో పాల్గొన్న క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు

జూబ్లీహిల్స్, మే 3: లోక్‌సభ ఎన్నికల్లో అర్హులందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ సెగ్మెంట్ నోడల్ ఆఫీసర్ వెంకటకిషన్‌రావు అన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం ఆవరణలో 'స్వీప్' నిర్వహించారు. క్రీడాకారులు, కోచ్‌లతో అవగాహన వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్వోలు దశరథ్ సింగ్ రాథోడ్, సేవా ఇస్లావత్, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

జూబ్లీహిల్స్, మే3: ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేసేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో జూబ్లీహిల్స్ ఎన్నికల సిబ్బంది ఓటు వేయనున్నారు.

పజ్జన్న గెలుపునకు ప్రచారం

ఎంఎస్‌మక్తాలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రసన్న రామ్మూర్తి, బీఆర్ఎస్ శ్రేణులు

ఖైరతాబాద్, మే 3: బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ గెలుపును కాంక్షిస్తూ హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి నేతృత్వంలో సోమాజిగూడ డివిజన్‌లోని ఎంఎస్‌మక్తా, బీఎస్‌మక్తాలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ముస్లింలను ఓట్లు అభ్యర్థించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు చేసిన అభివృద్ధిని వివరించారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

బంజారాహిల్స్, మే 3: భార్యను వేధింపులకు గురిచేస్తున్న భర్తతో పాటు కుటుంబసభ్యులపై ఫిలింనగర్ పీఎస్‌లో గృహ హింసతో పాటు అట్రాసిటీ కేసు నమోదైంది. డైమండ్‌హిల్స్‌లోని సుప్యాన్ రెసిడెన్సీలో ఉంటున్న స్వాతికి 2014లో బొబ్బా శరత్‌చంద్ర పరిచయమయ్యాడు. పెద్దలను ఒప్పించి 2019లో పెళ్లి చేసుకున్నారు. 10లక్షల విలువైన బంగారం, ఇతర వస్తువులను స్వాతి కుటుంబసభ్యులు ఇచ్చారు. పెళ్లయిన ఏడాది నుంచే అత్తతోపాటు భర్త ఆమెను కులం పేరుతో దూషించడంతో పాటు వేధిస్తున్నారు. స్వాతి బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి, ఆమె పేరుతో లోన్ తీసుకుని ఎగవేశారు. భర్త రెండు నెలల క్రితం ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో బాధితురాలి ఫిర్యాదుతో శుక్రవారం ఫిలింనగర్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 498(ఏ)తోపాటు ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం

- కాసాని గెలుపే లక్ష్యంగా ముందుకు
- బీసీబిడ్డను గెలిపించుకుంటామంటూ ఇంటింటి ప్రచారంలో పార్టీ శ్రేణులు

నానాజీపూర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

శంషాబాద్ రూరల్, మే 3: మరోసారి మోసపోకుండా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ.. శంషాబాద్ జడ్పీటీసీ తన్వీరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కె.చంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా నానాజీపూర్, కాచారం గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌తో పాటు రైతుబంధు, రైతుబీమా అందిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి సాగు నీరందించడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక ఎకరా భూమి నీరులేక ఎండిపోలేదని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు నీరటి రాజు ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, ఉపాధ్యాక్షుడు శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు రాంగోపాల్, కల్పనరెడ్డి, సింహారెడ్డి ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కాసానికి మద్దతుగా...

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు బస్తీల్లో టీఆర్ఎస్ శ్రేణులు కాసానికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంతారం నరేశ్, యువజన విభాగం అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, డాక్టర్ నవాబ్ ముంతాజ్, పాపయ్యాదవ్, యాదిరెడ్డి, సురేశ్‌గౌడ్, సాగర్ గౌడ్, సుమన్‌గౌడ్, షానవాజ్, రాజు సుందర్‌గౌడ్, నరసింహ, చందు, మాలకీరత్నం, రాందాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు..

మణికొండ: కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ అన్నారు. కాసానికి మద్దతుగా శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు బుద్దోల్ శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్‌రావుచౌహాన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దోల్ కావ్యశ్రీరాములు, శైలజవినోద్, మైనార్టీ నాయకుడు బషీర్, బుద్దోల్ బాబు, మల్లేశ్, అందె లక్ష్మణ్‌రావు, విఠలయ్య పాల్గొన్నారు.

హైదర్‌గూడలో..

అత్తాపూర్: హైదర్‌గూడలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరాంరెడ్డి నాయకులు అమరేందర్, సుభాష్ రెడ్డి, చిత్తారి, చిన్న, సంతోష్‌గౌడ్, కార్తీక్‌గౌడ్, రవీందర్‌గౌడ్, యాదగిరి, లక్ష్మణ్, నరేందర్, రాముయాదవ్, నరేందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, శ్రీ